ఖనిలో జ్యోతిరావు పూలే విద్యాలయాన్ని నిర్మించాలి

- మంత్రి పొన్నంకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ వినతి

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 20: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మహాత్మా జ్యోతి రావు పూలే విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ, రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి రూ.35 కోట్లతో జ్యోతిరావు పూలే విద్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో విద్యారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌ను మోడల్‌గా పునర్నిర్మించాలని చేపట్టాలని పేర్కొన్నారు. 30 ఏండ్ల క్రితం జనాభా ప్రతిపాదికన నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల రవాణా పెరిగిందని, ఉమ్మడి జిల్లాలో అధిక ఆదాయం కలిగిన ఈ బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దాలన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలోనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని, తద్వారా వచ్చే ఆదాయం ఆర్టీసీకి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బస్టాండ్ ఆవరణలోనే పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అలాగే, రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ కోరారు. ఈ మేరకు శనివారం హైదారాబాద్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టుపై చర్చించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

బాధిత కుటుంబాలకు దాసరి పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, జనవరి 20: పెద్దరాత్‌పల్లిలో గొడుగు కొము రయ్య, తాత కొమురయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీపీ సంపత్, బీఆర్‌ఎస్ నాయకులు దేవయ్య, మల్లయ్య, సంపత్, శ్రీకాంత్, రాజకొమురయ్య, రాం చంద్రారెడ్డి, సారయ్య, సతీశ్ ఉన్నారు.

పెద్దరాత్‌పల్లిలో బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

యూనివర్సల్ పాఠశాల విద్యార్థుల ఔదార్యం

పాలకుర్తి, జనవరి 20: గన్‌శ్యాందాస్‌నగర్ యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమా న్యం సంయుక్తంగా సేకరించిన రూ.57వేల విరాళాన్ని మంథని డివిజన్ హ్యాండ్‌క్యాప్ వెల్ఫేర్ సొసైటీ(ఎం డీహెచ్‌డబ్ల్యూఎస్) సంస్థకు శనివారం పాఠశాల వద్ద అందజేశారు. కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు అఫ్జల్ మాట్లాడుతూ.. కరోనా సమ యం నుంచి నాలుగేళ్లుగా, ప్రతియేటా విద్యార్థులు ఈ ప్రాంతంలో తల్లిదండ్రుల నుంచి విరాళాలు సేకరించి ఒక సంస్థకు అందజేస్తున్నారన్నారు. అనాథలకు, వృద్ధులకు, దివ్యాంగులకు చేయూతను అందించాలన్న స్వభా వం బాల్యం నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంస్థ ప్రతినిధులకు విరాళం అందజేస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి: జీపీడీపీ జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, జనవరి 20: గ్రామాలను శుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, వారి ఆరోగ్యమే లక్ష్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం, జీపీడీపీ శిక్షణ, ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలపై, పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో వేర్వేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గ్రామాల్లో చెత్త బయట వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం ఉపాధి మహిళల ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేయడం వల్ల కలిగే లాభాలు ప్రతి ఇంటికి ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో నిర్మించిన డంప్ షెడ్లకు అప్రోచ్ రోడ్లు ఉండాలని, లేని పక్షంలో ఉపాధి హామీ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

'ప్రజావాణి, సీఎంవో' పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రభుత్వం ద్వారా ప్రజలకు వివిధ సేవలు నిర్దేశిత సమయంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే అంశంపై ప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలన్నారు. ప్రజావాణి, సీఎంవో దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులకు 10జీపీఏ వచ్చినప్పటికీ, ఒక విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉండడమే కీలకమన్నారు. విద్యాశాఖ ద్వారా ఉదయం పదో తరగతి విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులు సైతం గ్రామాల్లో విద్యార్థుల ఇంటికి ఉదయం పారిశుధ్య తనిఖీల సమయంలో వెళ్లి పరిశీలించాలన్నారు. వారి తల్లిదండ్రులతో పిల్లల చదువుపై మాట్లాడి ప్రోత్సాహించాలని కలెక్టర్ కోరారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

మహిళా సాధికారతకు మద్దతివ్వాలి

ప్రతీ మహిళ సాధికారత సాధించే అంశంలో ప్రతీ ఒక్కరూ తమ వంతు మద్దతు అందించాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ కోరారు. కలెక్టరేట్‌లో ఈనెల 24న నిర్వహించే జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణలో అదనపు కలెక్టర్లతో కలిసి పాల్గొన్నారు. తమ వంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. అనంతరం మహిళా సాధికారత, బాలికా దినోత్సవం, బేటి బచావో బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామీణాభివృద్ధి జిల్లా అధికారి శ్రీధర్, పంచాయతీ జిల్లా అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ అధికారి జిల్లా మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్‌ఖాన్, సీపీవో రవీందర్, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం నాయకులు

గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని, జనవరి 20: గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు కలిశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి గని కార్మికుల సమస్యలను విన్నవించారు. సింగరేణిలో నూతన భూగర్భ గనులు తీసుకురావాలని, బిడ్‌లలో యాజమాన్యం పాల్గొనేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు, కోల్ ఇండియాలో కార్మికులకు యాజమాన్యం చెల్లిస్తున్న పెర్క్స్‌పై ఐటీ మినహాయింపు, అధికారులకు చెల్లిస్తున్న మాదిరిగానే కార్మికులకు కూడా చెల్లించేలా చూడాలన్నారు. ఇటీవల కోర్టు ఉత్తర్వుల ప్రకారం 149మంది జూనియర్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఇక్కడ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య, ప్రధానకార్యదిర్శ రాజ్‌కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీ రంగయ్య, డిప్యూటీ ప్రధానకార్యదర్శులు సారయ్య,వీరభద్రయ్య పాల్గొన్నారు.

ఆర్జీ-3 సీహెచ్‌పీలో రికార్డు స్థాయి బొగ్గు రవాణా

రామగిరి, జనవరి 20: సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా సీహెచ్‌పీ రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా చేసింది. రోజుకు సుమారు 26వేల టన్నులు(13 రేకులు) బొగ్గు రవాణా చేసే ఆర్జీ-3 సీహెచ్‌పీ శుక్రవారం 37,058 టన్నుల బొగ్గు (18రేకులు) ఎన్టీపీసీకి రవాణా చేసి రికార్డు నెలకొల్పింది. శుక్రవారం ఓసీపీ-1 గనిలో 10,500 టన్నుల బొగ్గు ఉత్పత్తికి గానూ 15,716 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. రవాణాలోనూ, ఉత్పత్తిలోనూ ఈ ఘనత సాధించినందుకు ఏరియా ఇంజినీరు ఎలీషా, పీవో రాధాకృష్ణ, డీజీఎం కాశీ విశ్వేశ్వరరావుతోపాటు సంబంధిత అధికారులు, ఉద్యోగులను ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముమ్ముందు అందరూ కలిసికట్టుగా పని చేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలన్నారు.

వేసవిలో విద్యుత్ సమస్యలేకుండా చర్యలు

పెద్దపల్లి, జనవరి 20: వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ బొంకూరి సుదర్శనం తెలిపారు. ఎస్‌ఈ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ అధికారులు, సిబ్బంది పెద్దపల్లి టౌన్ -1 పరిధిలోని విద్యుత్ మీటర్ల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు 115 బ్యాచ్‌లుగా ఏర్పడి పెద్దపల్లి టౌన్ -1 పరిధిలోని విద్యుత్ మీటర్ల పనితీరు, ఇంట్లో, షాపుల్లో ఉన్న విద్యుత్ కనెక్షన్లను తనిఖీ చేశారన్నారు. 9660 సర్వీసులను తనిఖీ చేసి, వినియోగదారులకు వాడుతున్న లోడ్ కన్న అదనంగా వాడుతున్న 269 మందికి రూ.7.20 లక్షలు కట్టాలని నోటీసులు ఇచ్చామన్నారు. ఇంటి కొరకు విద్యుత్ కనెక్షన్ తీసుకుని, దుకాణానికి వాడుతున్న వారిని గుర్తించామని తెలిపారు.

కార్మికుల పదోన్నతిపై డీజీఎం సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 20: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో పని చేస్తున్న కార్మికుల పదోన్నతులపై డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్ ఏరియా సంక్షేమాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సీఎంపీఎఫ్, హెచ్‌ఎల్‌ఆర్‌ఎస్, మెడికల్ కార్డు, క్వార్టర్ల కేటాయింపు, ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలు, పదోన్నతులు, డిపెండెంట్ ఉద్యోగుల పేర్లను రూల్స్ ప్రకారం డాక్యుమెంట్లు పరిశీలించి పైఅధికారులకు పంపించాలని సూచించారు. డివిజన్‌లో కార్మికుల సంక్షేమం, ఇతర అంశాలు పెండింగులో లేకుండా చూసుకోవాలన్నారు. పర్సనల్ విభాగం అధికారులు అనిల్‌కుమార్, వేణుగోపాల్, సురేందర్, ఓంకారి బాబు, జయరాజు పాల్గొన్నారు.

బాలికల సాధికారత వర్క్‌షాపును సందర్శించిన ఈడీ

జ్యోతినగర్, జనవరి 20: బాలికల సాధికారత కోసం రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం బుధవారం గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ పేరిట ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన వర్క్‌షాపును శనివారం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు సందర్శించారు. విద్యార్థులు తయారు చేసి ఆర్ట్, క్రాఫ్ట్‌లను పరిశీలించారు. వర్క్‌షాప్ శిక్షణ నైపుణ్యతపై విద్యార్థినులతో మాట్లాడారు. ఇక్కడ ఎన్టీపీసీ జీఎం అనిల్‌కుమార్, ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, దీప్తి, మహిళా సభ్యులు ఉన్నారు.

సీఎండీకి వినతి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 20: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మిక సమస్యలు పరిష్కరించాలని సంస్థ సీఎండీ బలరాంనాయక్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీని కలిసి కోల్ ఇండియా జేబీసీసీఐలో చేసిన ఒప్పందం మేరకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని గుర్తు చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.22 ప్రకారం వేతనాలు పెంచాలని, 2022 సెప్టెంబరులో జరిగిన 18రోజుల సమ్మె సందర్భంగా చేసిన ఒప్పందంలోని 20శాతం బోనస్, నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

రామగిరి, జనవరి 20: నిర్దేశించిన బొగ్గు ఓ.బి(మట్టి వెలికితీత) లక్ష్యాలను సాధించుకోవాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి. వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రామగుండం-3లోని ఓసిపి-1,2 గనులను శనివారం సందర్శించి, పనులను పరిశీలించారు. ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ఉత్పత్తి లక్ష్యాలకు చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.రా జేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కె.వి. రామారావు ఉన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలతో అధిక కాత

ధర్మారం, జనవరి 20: తెగుళ్లు, కీటకాలు సోకకుండాఎప్పటికప్పుడూ సస్యరక్షణ చర్యలు చేపడితే మామిడిలో అధిక కాత వస్తుందని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్త భాస్కర్‌రావు రైతులకు సూచించారు. ఈ మేరకు శనివారం మండలంలోని చామనపల్లి, కటకనపల్లి, కొత్తూరులో మామిడి తోటలను మండల ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, సర్పంచ్ రాజయ్య, రైతులతో కలిసి పరిశీలించారు. మామిడి తోటల్లో కనబడుతున్న తేనెమంచు పురుగు, తామర పురుగులు ఉధృతి నివారణకు సూచనలు చేశారు.

బాలికలు చదువులో ముందుండాలి

ఓదెల, జనవరి 20: బాలికలు చదువులో ముందుండాలని ఎంపీపీ కునారపు రేణుకాదేవి అన్నారు. ఓదెల జడ్పీ స్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని సూచించారు. హెచ్‌ఎం పద్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

కల్వచర్ల వద్ద లీకైన పైప్‌లైన్

రామగిరి, జనవరి 20: కల్వచర్ల గ్రామ సమీపంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి ముత్తారం మండలంలోని శుక్రవారం పేట చింతల ప్రాజెక్టుకు నీళ్లు సరఫరా జరిగే 2 టీఎంసీ పైప్‌లైన్ శనివారం లీకవడంతో అక్కడి రైతుల పంట పొలాలకు తీవ్రనష్టం వాల్లింది. పంటలను సర్పంచ్ గంట పద్మావెంకటరమణారెడ్డి సందర్శించి సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు ఫోన్ ద్వారా తెలియజేశారు. దీంతో రైతులకు నష్టం వాటిల్లిందని, వారికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, అలాగే పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు, రైతులు విన్నవించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

బాధిత కుటుంబాలకు చందర్ పరామర్శ

బాధిత కుటుంబంతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, జనవరి 20: ఇటీవల కల్తీ కల్లు తాగి మృతిచెందిన మామిడి రమేశ్, నవన్ కుటుంబాలను శనివారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. అడ్డగుంటపల్లి, ఎన్టీఆర్‌నగర్‌లోని బాధితుల ఇంటికి వెళ్లి వారిని ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ కార్పొరేటర్ గోపాల్, నాయకులు అచ్చేవేణు, చెల్కలపల్లి శ్రీనివాస్, మేకల తిరుపతి, మేతుకు దేవరాజ్ ఉన్నారు.

ట్రినిటీలో రామాలయ నమూనా ప్రదర్శన

విద్యార్థులను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి

పెద్దపల్లి కమాన్, జనవరి 20: పెద్దపల్లి ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో శనివారం అయోధ్య రామాలయ నమూనాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీతారాములు, లక్ష్మణుడు, హన్మంతుడి వేష ధారణతో అలంకరించారు. ట్రినిటీ చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి మాట్లాడారు. శ్రీరాముడి జీవిత విశేషాలు, ఆలయ ప్రాముఖ్యతను వివరించారు.

ఓటు నమోదుపై క్యాంపెయినింగ్

జ్యోతినగర్(రామగుండం)/కమాన్‌పూర్, జనవరి 20: రామగుండం మండలంలో శనివారం ఓటరు నమోదు, సవరణకు అవసరమైన 6,7,9 దరఖాస్తులను ఆయా పోలింగ్‌స్టేషన్‌లో బూత్‌స్థాయి అధికారులు స్వీకరించారు. ఎన్టీపీసీలోని రావూస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 49, 50, 51, 52 పోలింగ్ బూత్‌లో బీఎల్‌వో సూపర్‌వైజర్ శంకర్‌స్వామి, ఆర్పీలు పద్మావతి, ధనలక్ష్మి, మోహర్‌రాజ్, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అలాగే కమాన్‌పూర్, గుండారంలో ఓటరు నమోదు కేంద్రాన్ని మంథని ఆర్డీవో హనుమానాయక్, తహసీల్దార్ వంగళ మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు. బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

'ఓటు'పై కళాకారుల అవగాహన

సుల్తానాబాద్, జనవరి 20: సుల్తానాబాద్ బల్దియా పరిధిలోని పూసాలలో శనివారం సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు అవశ్యకతను వివరించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్‌గౌడ్, డిల్లీ వెంకటస్వామి, నారగోని సరిత, స్పందన, స్వప్న, శ్వేత, ఉప్పు స్పందన ఉన్నారు.

సైకిల్‌పై అయోధ్యకు..

ధర్మారం, జనవరి 20: కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు వంశీ, ఆదిత్య దైవభక్తిని చాటుకుంటున్నారు. కరీంనగర్ నుంచి 1,200 కిలోమీటర్ల దూరంలోని యూపీలోని అయోధ్యకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ నెల 22న శ్రీరామ మందిరంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం ప్రారంభించిన యాత్ర, అదేరోజు రాత్రి ధర్మారం మండల కేంద్రానికి చేరుకోగా స్థానిక రామభక్తులు స్వాగతం పలికారు. కాగా, 20 నుంచి 25 రోజుల్లో అయోధ్యకు చేరుకుంటామని యువకులు తెలిపారు.

ర్యాగింగ్ నివారణ అందరి బాధ్యత

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 20: అమానవీయమైన ర్యాగింగ్ నివారణ అందరి బాధ్యత అని గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం సిమ్స్ వైద్య కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాగింగ్ నివారణ అవగాహన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారు ఎవరైనా శిక్ష అర్హులే అన్నారు. ర్యాగింగ్ నివారణకు విద్యా సంస్థల్లో కమిటీలు వేయాలన్నారు. ఇక్కడ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, లీగల్ సోషల్ వర్కర్ శంకర్, న్యాయవాదులు భూమయ్య, వరలక్ష్మి, షానవాజ్, లీగల్ వలంటీర్ సుజాత ఉన్నారు.

గణిత పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్/ కాల్వశ్రీరాంపూర్/ జ్యోతినగర్(రామగుండం)/మంథని, జనవరి 20 గణిత దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మండల స్థాయి గణిత పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఎంపికైన విద్యార్థులకు సోమవారం జిల్లా కేంద్రంలోని అమర్ చందర్ కళ్యాణమండపంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

ఓదెల, జనవరి 20: కొలనూర్ జడ్పీ స్కూల్‌లో పనిచేసి బదిలీపై వెళ్తున్న మోహన్, కరుణశ్రీని తోటి ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. సర్పంచ్ సామ మణెమ్మ, ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాకాల సంపత్‌రెడ్డి, నాయకులు బైరి రవిగౌడ్, మాటూరి రత్నం, దొడ్డె శంకర్, హెచ్‌ఎం యేసుదాస్ ఉన్నారు.

జిల్లాస్థాయి స్కేటింగ్‌లో ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, జనవరి 20: జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో సుల్తానాబాద్‌లోని ఐపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు డైరెక్టర్ సంజీవ్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. అండర్ 14, 17 బాలుర విభాగంలో వి. శివప్రసాద్ సిల్వర్ మెడల్, ఎం. సంప్రీత్ బ్రాంచ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వారిని శనివారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు సత్యం ఇక్బాల్, శివ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

స్కేటింగ్ విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

గౌడ సంఘం సమస్యలు పరిష్కరిస్తాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఎలిగేడు, జనవరి 20: గౌడ సంఘం సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే, వెంటనే పరిష్కరిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. శనివారం సుల్తాన్‌పూర్‌కు చెందిన గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా సంఘం నాయకుల కోరిక మేరకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి, కమాన్ నుంచి ఎల్లమ్మ గుడి వరకు సీసీరోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ తిరుపతిగౌడ్, సంఘం అధ్యక్షుడు వీరస్వామిగౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతిగౌడ్, నాయకులు మోహన్‌గౌడ్, నారాయణగౌడ్, పరశురాములుగౌడ్, దేవేందర్ గౌడ్, కనుకయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లున్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

పెద్దపల్లి టౌన్, జనవరి 20: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి నేటి వరకు దేశాన్ని అన్నిరంగాల్లో సర్వనాశం చేశారని కార్మిక సంఘా జేఏసీ నాయకుడు కే.విశ్వనాథ్ ఆరోపించారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో విశ్వనాథ్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కేవలం ఆదానీ, అంబానీలకు మాత్రమే దేశ సంపదను దోచిపెడుతుందని మండిపడ్డారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు తలపెట్టిన భాతర్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 30న పరిశ్రమల యజమానులతో రౌండ్ టెబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇక్కడ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సునీల్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేశ్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామన్న పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో గృహిణి మృతి

వైశాలి (ఫైల్)

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 20: ఓ గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో శనివారం జరిగింది. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐ స్వామి వివరాల ప్రకారం.. హనుమాన్‌నగర్‌కు చెందిన వైశాలి(28) పెండ్లి, గతేడాది మే 10న హైదరాబాద్‌లోని బోరబండకు చెందిన మౌర్య సురేందర్‌తో జరిగింది. పెండ్లయిన నెల తర్వాత భర్త సురేందర్ రోజూ మద్యం తాగొచ్చి భార్యను కొట్టేవాడు. ఈనెల 15న రాత్రి వైశాలిని గోదావరిఖనికి తీసుకువచ్చి పుట్టింటి వద్ద వదిలిపెట్టాడు. అస్వస్థతతో ఉన్న వైశాలికి ఈనెల 16,17 తేదీల్లో గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో చికిత్స చేయించారు. అయినా తగ్గకపోవడంతో శనివారం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే వైశాలి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగా వైశాలి భర్త సురేందర్ తన కూతురిని కొట్టడంతోనే మృతి చెందినట్లు తల్లి కన్నూరి కోమల ఆరోపించింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.